ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 13 .11.2025 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈరోజు బోట్స్వానాలోని ప్రవాస భారతీయులను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు.

2. T-90 శతఘ్నుల సమర్ధతతను మరింత పెంచడానికి 2 వేల 95 కోట్ల రూపాయలకు పైగా విలువైన INVAR యాంటీ-ట్యాంక్ క్షిపణుల సేకరణ కోసం రక్షణ మంత్రిత్వ శాఖ , భారత్ డైనమిక్స్ లిమిటెడ్‌తో ఒక ఒప్పందంపై సంతకం చేసింది.

3. బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు రేపు ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుంది. రాష్ట్రంలోని 38 జిల్లాల్లోని 46 కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

4. రేపటి నుండి ప్రారంభమయ్యే రెండు రోజుల 30వ CII భాగస్వామ్య శిఖరాగ్ర సదస్సు 2025 కు విశాఖపట్నం ఆతిథ్యం ఇవ్వనుంది.

**PRESIDENT-BOTSWANA-INDIAN COMMUNITY**

ఈరోజు బోట్స్వానాలోని ప్రవాస భారతీయులను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఉగ్రవాద దాడిలో మరణించిన వారి కుటుంబ సభ్యులు, స్నేహితులకు రాష్ట్రపతి సంతాపం తెలిపారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి జ్ఞాపకార్థం ఒక నిమిషం మౌనం పాటించారు. రెండు దేశాల మధ్య స్నేహానికి సజీవ వారధిగా

ప్రవాసులున్నారని అభివర్ణించారు. దేశంలో ఆర్థిక వృద్ధికి , ఉపాధి కల్పనకు దోహదపడిన బోట్స్వానాలోని 10 వేల మంది భారతీయ సమాజాన్ని రాష్ట్రపతి ప్రశంసించారు. వారు తమ కృషి ద్వారా బోట్స్వానా సమాజంలో గౌరవ స్థానాన్ని సంపాదించుకున్నారని అభినందించారు. వసుధైవ కుటుంబకం దార్శనికతను సాకారం చేసుకోవడంలో వారు చేసిన కృషికి ధన్యవాదాలు తెలిపారు.

**NSD**

**CHEETAHS**

ప్రాజెక్ట్ చీతా కింద భారత్ కి, బోట్స్వానా దేశం చిరుతల అప్పగింతను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వీక్షించారు. గబోరోన్ సమీపంలోని నేచర్ రిజర్వ్ లో ఈరోజు జరిగిన కార్యక్రమంలో బోట్స్వానా అధ్యక్షుడు డూమా బోకో కూడా పాల్గొన్నారు. ఘాంజీకి చెందిన చిరుతలను భారత్ , బోట్స్వానా నిపుణులు మోకోలోడి నేచర్ రిజర్వ్ లోని కేంద్రంలోకి విడుదల చేశారు. ఈ చిరుతలను బోట్స్వానా, మన దేశానికి కానుకగా ఇచ్చింది. చిరుతలను భారత్ కు తరలించే ముందు కొంతకాలం నిర్బంధ కేంద్రంలోనే ఉంచుతారు. భారత్ లో చిరుతల సంతతి పునరుత్పత్తికి సహాయం చేయడానికి బోట్స్వానా మన దేశానికి ఎనిమిది చిరుతలను ఇవ్వనుంది.

**NSD**

## DEFENCE-MOU

T-90 శతఘ్నుల సమర్థతను మరింత పెంచడానికి 2 వేల 95 కోట్ల రూపాయలకు పైగా విలువైన INVAR యాంటీ-ట్యాంక్ క్షిపణుల సేకరణ కోసం రక్షణ మంత్రిత్వ శాఖ , భారత్ డైనమిక్స్ లిమిటెడ్‌తో ఒక ఒప్పందంపై సంతకం చేసింది. దేశ రక్షణలో ఆత్మనిర్భరతను సాధించాలనే దార్శనికతకు అనుగుణంగా దేశీయ పరిశ్రమల ద్వారా ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానాలను అభివృద్ధి చేయడం కూడా ఈ ఒప్పందం లక్ష్యంగా ఉంది. ఈ ఒప్పందంపై రక్షణ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు, BDL ప్రతినిధులు న్యూఢిల్లీలో సంతకం చేశారు.

**NSD**

**GOYAL - CANADA MEET**

న్యూఢిల్లీలో జరిగిన కెనడా అంతర్జాతీయ వాణిజ్య శాఖ సమావేశానికి కెనడా మంత్రి మణీందర్ సిద్ధు, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశం వాణిజ్యం , పెట్టుబడులపై 7వ భారత్-కెనడా మంత్రివర్గ సంభాషణలో భాగమని గోయల్ సామాజిక మాధ్యమ పోస్ట్‌లో తెలియజేశారు. ఈ సమావేశంలో ఇరుపక్షాలు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని బలోపేతం చేయడానికి, పెట్టుబడులను ప్రోత్సహించడానికి, భారత్, కెనడా మధ్య సహకారాన్ని మరింతగా పెంచుకోవడానికి గల మార్గాలను చర్చించాయని గోయల్ అన్నారు.

**NSD**

## BIHAR ELECTIONS COUNTING

బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు రేపు ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుంది. బీహార్‌లోని 38 జిల్లాల్లోని 46 కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల లెక్కింపు జరుగుతుంది. 243 అసెంబ్లీ నియోజకవర్గాలకు పోలింగ్ రెండు దశల్లో జరిగింది. మొత్తం 2 వేల 616 మంది అభ్యర్థుల రాజకీయ భవిత్యం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలలో (EVMలు) నిక్షిప్తమై ఉంది. ఈ సందర్భంగా బీహార్ ప్రధాన ఎన్నికల అధికారి వినోద్ సింగ్ గుంజియాల్ ఆకాశవాణి న్యూస్‌తో మాట్లాడుతూ... పోలింగ్‌లో ఉపయోగించిన EVMలు, VVPATలను మూడంచెల భద్రతా వ్యవస్థ కింద స్ట్రాంగ్ రూమ్‌ల లో భద్రంగా సీల్ చేసి పెట్టామని చెప్పారు. అన్ని కౌంటింగ్ కేంద్రాలలో విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు ఉన్నాయని వినోద్ సింగ్ అన్నారు.

S/B-SI వినోద్ సింగ్

**NSD**

**COUNTING:**

హైదరాబాద్, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయ భాస్కర రెడ్డి స్టేడియంలో రేపు ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం అవుతుంది. ఎన్నికల అధికారులు - లెక్కింపు కోసం 42 టేబుళ్లను ఏర్పాటు చేశారు . ఓట్ల లెక్కుంపు ప్రక్రియ 10 రౌండ్లలో పూర్తవుతుంది.

ఉప ఎన్నికలో 48.49 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నార ని ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి తెలిపారు. బిఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఈ ఉప ఎన్నిక అనివార్యమైంది. మొత్తం 58 మంది అభ్యర్థులు పోటీ చేశారు.

**IANS**

**VIZAG-CII SUMMIT**

రేపటి నుండి ప్రారంభమయ్యే రెండు రోజుల 30వ CII భాగస్వామ్య శిఖరాగ్ర సదస్సు 2025 కు విశాఖపట్నం ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, భారత పరిశ్రమల సమాఖ్య (CII) సంయుక్తంగా ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నాయి. ఉప రాష్ట్రపతి C.P. రాధాకృష్ణన్ ఈ స దస్సును ప్రారంభి స్తారు. కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ ప్రారంభోత్సవంలో పాల్గొని కీలక ప్రసంగం చేస్తారు. ప్రోగ్రెస్‌లో భాగస్వాములు - విక్షిత్ భారత్ 2047కి భారతదేశం రోడ్‌మ్యాప్ అనే స దస్సు ఇతివృత్తంగా ఉంది. హరిత ఇంధనం , ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, అంతరిక్షం, రక్షణ, పర్యాటక రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించడం ఈ స దస్సు ముఖ్య ఉద్దేశ్యం . ఈ స దస్సుకు 100 మందికి పైగా విదేశీ ప్రతినిధులు హాజరవుతారని భావిస్తున్నారు. ఈ సదస్సులో భాగంగా ఈరోజు నిర్వహించిన ఇండియా యూరప్ బిజినెస్ పార్టనర్‌షిప్ రౌండ్‌టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశాఖపట్టనాన్ని అందమైన ఆకుపచ్చ , సురక్షితమైన నగరంగా ప్రశంసించారు.

**NSD**

**EC-SIR**

ఈనెల 4న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ రివిజన్ SIR ఫేజ్ II ప్రారంభించినప్పటి నుండి 42 కోట్లకు పైగా గణన ఫారాలను ఓటర్లలో పంపిణీ చేసినట్లు ఎన్నికల సంఘం ఈరోజు తెలియజేసింది. ఈ దశలో కవర్ చేయాల్సిన మొత్తం 51 కోట్ల మంది ఓటర్లలో ఇది 82.71 శాతం. కాగా, ఉత్తరప్రదేశ్‌లో గరిష్టంగా 12 కోట్ల 33 లక్షలకు పైగా ఫారాలను అందజేశారు. పశ్చిమ బెంగాల్‌లో 7.14 కోట్లకు పైగా ఫారాలు ఇచ్చారు. రెండవ దశలో , ECI తొమ్మిది

రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాలలో SIRను ప్రారంభించింది. కొనసాగుతున్న గణన దశ వచ్చే నెల 4 వరకు కొనసాగుతుంది.

**NSD**

**IMD-WEATHER**

కేరళ, మాహేలోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఛత్తీస్‌గఢ్, తూర్పు రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో ఈరోజు తీవ్రమైన చలి గాలులు వీచే అవకాశాలు ఉన్నాయని ఆ శాఖ సూచించింది. దేశంలో ఈశాన్య ప్రాంతంలో ఒక మోస్తరు పొగమంచు అలుముకుంటుందని, కనిష్ట ఉష్ణోగ్రతలు రెండు నుండి మూడు డిగ్రీల సెల్సియస్ తగ్గుతుందని వాతావరణ శాఖ పేర్కొంది.

**NSD**

**VAISHNAW - MEET WORLD CHAMP**

కేంద్ర సమాచార, ప్రసార మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు ప్రపంచ కప్ క్రికెట్ విజేత లను కలిసుకుని సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమ సమావేశంలో ఛాంపియన్‌లు తమ ప్రయాణం , మైదానంలో అనుభవాల స్ఫూర్తిదాయకమైన కథలను తనతో పంచుకున్నారని సామాజిక మాధ్యమ పోస్ట్‌లో వైష్ణవ్ చెప్పారు.

**NSD**

**CM:**

నూతనంగా ఏర్పడిన తెలంగాణ – శక్తి వంతమైన, విజయవంతమైన రాష్ట్రమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు . ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు , వాతావరణానికి తెలంగాణ ప్రసిద్ధి చెందిందన్నారు. ప్రపంచ పెట్టుబడిదారులు తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాము లు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన వార్షిక US-ఇండియా వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ... రాబోయే కాలంలో మహిళల ఆర్థిక సాధికారత, నాణ్యమైన విద్య, నైపుణ్యాలు, హైదరాబాద్‌ను అత్యున్నత జీవన ప్రమాణాలతో ప్రపంచ స్థాయి నగరంగా మార్చడం తమ ప్రాధ్యానతగా ఉందన్నారు.

**PN**

**GAURAV::RZ** **EP-II**
**13-11-2025**

**PRESIDENT-BOTSWANA-INDIAN COMMUNITY**

President Droupadi Murmu addressed the members of the Indian community in Botswana today. The President paid condolences to the families and friends of the victims of the recent terrorist attack in Delhi. A minute's silence was also observed in the memory of those who lost their lives in this attack. She called the diaspora a living bridge of friendship between the two countries and applauded the 10,000 strong Indian community in Botswana for their contribution to economic growth and employment generation in the country. She noted that through their hard work, they have earned a place of respect in Botswana's society and congratulated them for being proud representatives of India in the country. She appreciated the community's contribution in social services and thanked them for their efforts in realising the vision of Vasudhaiv Kutumbakam. The President said that India is undergoing a transformation to become Viksit Bharat by 2047 and added that the diaspora is also an integral part of this development journey. She said that their achievements are India's pride, that their success raises India's stature. She urged the community to keep contributing to India-Botswana relations.

**<><><><>**

**BIHAR COUNTING**

Counting of Votes for the Assembly Elections in Bihar will begin at 8 AM tommorow. The votes will be counted at 46 counting centres across the 38 districts of Bihar. The polling for Assembly Elections for 243 Constituencies was held in two phases. The electoral fortune of all 2 thousand 616 candidates have been sealed in the Electronic Voting Machines (EVMs). Talking to Akashvani News, Chief Electoral Officer of Bihar, Vinod Singh Gunjiyal said the EVMs and VVPATs used in the polling have been sealed inside strong rooms under a three-layer security system. He said, elaborate security arrangements are in place at all the counting centres.

**[S/B-SI VINOD SINGH-18 SECS]**

**EC-SIR**

The Election Commission today informed that over 42 crore enumeration forms have been distributed among electors since the launch of Special Intensive Revision SIR Phase II on 4th of this month. It is 82.71

percent of the total 51 crore electors to be covered in this phase. Maximum of over 12 crore 33 lakh forms have been handed over in Uttar Pradesh. Over 7.14 crore forms have been given in West Bengal. In the second phase, the ECI has launched the SIR in nine states and three Union Territories. The ongoing Enumeration Phase will continue till 4th of next month.

**<><>AMAN/1717 HRS**

**GAURAV EP-I**

**13-11-2025**

**GOYAL - CANADA MEET**

Commerce and Industry Minister, Piyush Goyal chaired a meeting with Canada's Minister of International Trade, Maninder Sidhu in New Delhi. In a social media post, Mr Goyal informed that the meeting was part of 7th India-Canada Ministerial Dialogue on Trade and Investment. He added that during the meeting both the sides discussed avenues to strengthen bilateral trade, promote investments and deepen cooperation between India and Canada.

**<><>ROHAN/SAMARTH/1640 HRS**

**GAURAV EP-I**

**13-11-2025**

**VAISHNAW - MEET WORLD CHAMP**

Information and Broadcasting Minister, Ashwini Vaishnaw has expressed happiness after meeting World-Cup winning champions today. In a social media post, Mr. Vaishnaw said that during their meeting the champions shared with him inspiring stories of their journey and on-field experiences over the years.

**<><>ISHANI/ROHAN/1644 HRS**

**SB DP-I**

**13-11-2025**

**IMD-WEATHER**

India Meteorological Department has forecast heavy rainfall at isolated places over Kerala and Mahe today. The weather agency has also predicted cold wave to severe cold wave conditions over Chhattisgarh, East Rajasthan and Madhya Pradesh for the day. The Met department has also forecast shallow to moderate fog conditions and drop in minimum temperature by two to three degree Celsius over Northeast India.

Meanwhile, the air quality in Delhi-NCR continues to be in the severe

category. According to the Central Pollution Control Board, the average Air Quality Index (AQI) of the region was recorded at 403 as of 1 PM today.

The Commission for Air Quality Management (CAQM) has imposed Stage III of the Graded Response Action Plan (GRAP) in Delhi and adjoining areas.

**RISHU/1325HRS**

**GAURAV::RZ** **EP-I**
**13-11-2025**
**VIZAG-CII SUMMIT (FOR MARKET MANTRA)**

Visakhapatnam will host the two-day 30th CII Partnership Summit 2025, starting from tomorrow. The event is jointly being organised by the Andhra Pradesh government and the Confederation of Indian Industry (CII) at Andhra University Engineering College grounds.

**V/C-ALLU MURALI**

***Vice President C.P. Radhakrishnan is scheduled to launch the summit, and Union Commerce Minister Piyush Goyal is expected to participate in the Andhra Pradesh Pavilion inauguration and deliver keynote address.***

***The theme of the Summit is "Partners in Progress - India's Roadmap to Viksit Bharat 2047." The summit aims to attract investments in green energy, IT, electronics, automobiles, space, defence, and tourism. The State government positioning Visakhapatnam as a global trade gateway on India's eastern coast.***

***Over 100 foreign delegates are expected to attend the summmit. The Chief Minister is meeting industry leaders one-to-one to promote investment opportunities in the statee. Talks have already been held with representatives from Taiwan, Italy, Sweden, the Netherlands, and companies like Bharat Forge, ReNew Power, and Hero Future Engineers.***

***Participating in India Europe Business Partnership Roundtable organised today,as part of the summit, the Chief Minister praised Visakhapatnam as a beautiful green and safest city.***

**S/B - CM CHANDRABABU NAIDU**

***The summit will include roundtables, thematic discussions, project launches, and foundation stone laying ceremonies. Agreements are expected to include direct flights between Singapore and Vijayawada, boosting growth and jobs in Andhra Pradesh. Allu Murali, Akashvani News, Visakhapatnam.***

**<><><><>**

**ALLU MURALI/ VISAKHAPATNAM/ MAIL/ 1756 HRS.**